

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 170,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శుక్రవారం , తేదీ : 23-10-2026

ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్ నిరసనలకు లింక్.. ఫాక్స్ న్యూస్ రిపోర్ట్‌తో కాంగ్రెస్‌పై బీజేపీ ఫైర్



- ఫాక్స్ న్యూస్ కథనాన్ని ఉటంకిస్తూ కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్ర దాడి
- ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్‌లోని నిరసనలకు సంబంధం ఉందన్న రిపోర్ట్
- ఇది కాంగ్రెస్ 'ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర' అని ఆరోపణ
- విదేశీ సంస్థతో రాహుల్, సోనియా భేటీ అయ్యారని మరో నేత ఆరోపణ

ఢిల్లీ : ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న

2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు
కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు

- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదని అమిత్ షా పేర్కొన్నారు.
- త్వరలో పంజాబ్ లో జరిగే ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారని తెలిపారు.

ఢిల్లీ : కాంగ్రెస్ , ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికి కూడా ఎన్నికల్లో విజయం సాధించదని పేర్కొన్నారు. చొరబాటుదారులను కాపాడటానికే ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే



ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. పంజాబ్ నుంచి ఆప్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తారని హెచ్చరించారు. యమునా నదిని శుభ్రపరిచేందుకు చేపట్టిన రూ. 8,941 కోట్ల ప్రాజెక్టులను

భారత్- ఈయూ కొత్త అవకాశాలు'
పోలాండ్ ప్రధానితో మోదీ ద్వైపాక్షిక చర్చలు

- పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.
- భారతదేశం, పోలాండ్ మధ్య స్నేహం కేవలం దౌత్య సంబంధాలపై మాత్రమే కాకుండా మానవత్వం, కరుణ అనే ఉమ్మడి వారసత్వంపై కూడా ఆధారపడి ఉంది.



ఢిల్లీ : భారత్- యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్- పోలాండ్ భాగస్వామ్యానికి కొత్త అవకాశాలను సృష్టించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పోలాండ్ ప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భారతదేశం పెరుగుతున్న ఆర్థిక బలాన్ని, గత రెండేళ్లుగా ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న వేగాన్ని ప్రస్తావించారు. విశ్వసనీయమైన ప్రపంచ సరఫరా గొలుసులను అభివృద్ధి చేయడానికి, 2030 నాటికి తమ ఉమ్మడి ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని సాధించడానికి భారత్, పోలాండ్ కలిసి పనిచేస్తాయన్నారు. ' మిగతా..2లో

గడ్డం పెంచితే కేటీఆర్ సీఎం అయిపోతాడా?: ధర్మపురి అర్వింద్



- 2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమన్న ఎంపీ అర్వింద్
- గడ్డం పెంచితే కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేరంటూ వ్యంగ్యాస్త్రాలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని ఆరోపణ

హైదరాబాద్: నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడం వల్లే కేటీఆర్ ఆ పని చేస్తున్నారని, అయితే ఆయన గడ్డం పెరుగుతుందే తప్ప సీఎం మాత్రం కాలేరని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమని, బీజేపీ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని, ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కోసం తెరవెనుక చర్చలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు.

మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను
భాగస్వాములను చేసే బాధ్యత నాది

- తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని.. వారు విశ్వాసనీయమైన వారని కొనియాడారు.



హైదరాబాద్, అక్టోబరు 22 : తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని.. వారు విశ్వాసనీయమైన వారని కొనియాడారు. భూస్వాములు పేదల భూములను ఆక్రమిస్తే పండుగ సాయన్న ఎదురుతిరిగారని చెప్పారు. పండుగ సాయన్నను అన్యాయంగా హత్య చేశారని.. ఆయన చనిపోయి వందేళ్లు దాటినా నేటికీ నాట్లు, కోతల సమయంలో పండుగ సాయన్న పాటలు వినిపిస్తున్నాయని తెలిపారు.

పండుగ సాయన్న పేదలకు అండగా నిలిచారు..

నాడు ఎన్టీఆర్ హయాంలో రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో పండుగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. నిజాం హయాంలో దొరలు.. పేదల భూములను ఆక్రమిస్తుంటే వారికి అండగా పండుగ సాయన్న నిలిచారని ప్రశంసించారు. దొరలకు వ్యతిరేకంగా తాను ఓ దళాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సాయన్న ప్రజలకు ధాన్యం పంచడమే కాదని, మిగతా..2లో

ప్రకృతితో ఘర్షణ వద్దు..
విపత్తులను తప్పించలేం

- హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు
- ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు
- రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు
- 'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం
- ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తల ప్రశంస

హైదరాబాద్: ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ



సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక మిగతా..2లో

ఏపీకి తుఫాన్ ముప్పు..! భారీ వర్షసూచన.. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్..



బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముంది..

తమిళనాడులో ఎడతెరపిలేని వర్షం కురుస్తోంది.

కన్యాకుమారిలో కొండచరియలు విరిగిపడ్డాయి..

ఇప్పటికే తమిళనాడు వానలతో జనజీవనం అతలాకుతలమైంది.. మరోవైపు ఏపీకి తుఫాన్ ముప్పు పొంచి ఉంది.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముంది.. ఆ తర్వాత ఇది 28న తీరం దాటనుందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే.. తమిళనాడులో ఎడతెరపిలేని వర్షం కురుస్తోంది. కన్యాకుమారిలో కొండచరియలు విరిగిపడ్డాయి.. మిగతా..2లో

తెలంగాణలో దసరా ధూమ్ ధామ్.. నాలుగు రోజుల్లో రూ.755 కోట్ల మద్యం విక్రయాలు



దసరా పండుగకు రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

పండుగ ముందురోజు ఒక్కరోజే రూ.303 కోట్ల అమ్మకాలు

గతేడాది దసరా సీజన్‌ను మించిపోయిన విక్రయాలు

బీర్ల అమ్మకాలదే పైచేయిగా నమోదు

హైదరాబాద్: దసరా పండుగ తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఈసారి మద్యం అమ్మకాలు గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. పండుగకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా రూ.755.14 కోట్ల విలువైన మద్యం అమ్ముడై, సరికొత్త రికార్డు సృష్టించింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.698 కోట్ల విక్రయాలను ఈసారి అమ్మకాలు అధిగమించాయి. పండుగ సీజన్‌లో మద్యం అమ్మకాలు పెరగడం సాధారణమే అయినా, మిగతా..2లో

ఎంత వరకైనా పోరాడదాం



- వైసీపీ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ భేటీ
- స్థానిక ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో చర్చ
- చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపణ

అమరావతి : వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు

సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ
స్థానిక ఎన్నికలపై చర్చ

- సీఎం చంద్రబాబు నివాసానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు.
- స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు.



అమరావతి : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకుంటున్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎన్నికల వాయిదా నేపథ్యంలో తాజా పరిస్థితులు, కూటమి పార్టీల్లో రెబల్ అభ్యర్థుల వ్యవహారంపై ఇరువురు నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచారం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నెలకొన్న పరిస్థితులపైనా చర్చించినట్లు తెలిసింది. తాజా పరిణామాలపై ఆరా: పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల తుది జాబితా విడుదలను నిలిపివేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న మార్పులు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. ఎన్నికల సంఘం తదుపరి నిర్ణయం, మిగతా..2లో

నకిలీ వాట్సాప్ నిర్వాహకులకు పవన్ కల్యాణ్ కార్యాలయం హెచ్చరిక

- ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేస్తున్నారంటూ వచ్చిన వార్తలపై పవన్ కల్యాణ్ కార్యాలయం స్పందించింది.
- ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేరిట నకిలీ వాట్సాప్ ఛానల్ నిర్వాహకులకు అధికారిక హెచ్చరిక జారీ చేసింది.



అమరావతి, అక్టోబర్ 22: ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేస్తున్నారంటూ వచ్చిన వార్తలపై పవన్ కళ్యాణ్ కార్యాలయం స్పందించింది. ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేరిట నకిలీ వాట్సాప్ ఛానల్ నిర్వాహకులకు అధికారిక హెచ్చరిక జారీ చేసింది. 'ఐవజూబ్ఎ జమీా, 'ాాఅస్త్రతీఖ ాాతీఖు౧వంస్త్ర' పేరుతో నిర్వహిస్తున్న వాట్సాప్ ఛానల్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి చెందిన అధికారిక ఛానల్ కాదని స్పష్టం చేసింది. ఈ అనధికారిక ఛానల్ ద్వారా ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేరును, గుర్తింపును దుర్వినియోగం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే సమాచారాన్ని, సంబంధం లేని మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ - స్థానిక ఎన్నికలపై చర్చ

ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపైనా చర్చించినట్లు తెలుస్తోంది. రెబల్స్ వ్యవహారంపైనా చర్చ: స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం, అభ్యర్థుల ఎంపికతో పాటు రెబల్ అభ్యర్థుల పోటీ అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయావకాశాలు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నట్లు తెలిసింది. అయితే సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒంటరిగా వచ్చిన పవన్: గురువారం సీఎం చంద్రబాబు నివాసానికి పవన్ కల్యాణ్ వెళ్లారు. ఎలాంటి భద్రతా సిబ్బంది, కాన్వాయ్ లేకుండా ఒంటరిగా వచ్చిన ఆయన ముఖ్యమంత్రితో కొద్దిసేపు సమావేశమయ్యారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది.

ఎంత వరకైనా పోరాడదాం

న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు. "క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ చాలా అవసరం. పటిష్ఠ ఆధారాలను కోర్టుల ముందు ఉంచడం ద్వారా న్యాయపోరాటం చేద్దాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేద్దాం" అని జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

నకిలీ వాట్సాప్ నిర్వాహకులకు పవన్ కల్యాణ్ కార్యాలయం హెచ్చరిక

ఇతర అంశాలను ప్రచారం చేస్తోందని తెలిపింది. ఇలా అధికారిక కార్యాలయంగా తప్పుడు గుర్తింపుతో వ్యవహరించడం, ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని, ఇటువంటి చర్యలపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం కఠినంగా వ్యవహరిస్తుందని పవన్ కార్యాలయం వార్నింగ్ ఇచ్చింది. ఈ నకిలీ ఛానల్ వ్యవహారంపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదుకు తగిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ నకిలీ ఛానల్‌ను ప్రజలు విశ్వసించొద్దని, అనుసరించవద్దని, అందులోని సమాచారాన్ని ఇతరులకు పంపించవద్దని సూచించింది. పామాణికమైన సమాచారం, అధికారిక తాజా వివరాల కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి చెందిన అధికారికంగా గుర్తింపు పొందిన సోషల్ మీడియా ఖాతాలను, ధృవీకరించిన వాట్సాప్ ఛానల్‌ను మాత్రమే అనుసరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ కార్యాలయ గుర్తింపును దుర్వినియోగం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని.. బాధ్యులైన వారిని చట్టం ఎదుట నిలబెట్టి, తగిన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ కార్యాలయం హెచ్చరించింది.

ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్ నిరసనలకు లింక్.. ఫాక్స్ న్యూస్ రిపోర్ట్‌తో కాంగ్రెస్‌పై బీజేపీ ఫైర్

అల్లర్లకు, భారత్‌లో సీఈసీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలకు మధ్య సంబంధం ఉందంటూ అమెరికన్ మీడియా సంస్థ 'ఫాక్స్ న్యూస్' ప్రచురించిన కథనాన్ని బీజేపీ ఈ సందర్భంగా ఉటంకించింది. ఇది కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ పన్నిన కుట్ర అని ఆరోపిస్తూ, రాహుల్ గాంధీ ద్రోహి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఫాక్స్ న్యూస్ డిజిటల్ నిర్వహించిన పరిశీలనలో, 13 దేశాలకు చెందిన 101 సంస్థలు ఈ నిరసనలను సమన్వయం చేస్తూ మద్దతు ఇస్తున్నట్లు తెలిసిందని సదరు కథనం పేర్కొంది. ఫ్రాన్స్‌లోని అశాంతికి, భారత్‌లో యువత నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలకు మధ్య అంతర్జాతీయ సంబంధాలు ఉన్నట్లు ఆరోపించింది. గురువారం ఈ నివేదికను ఆధారంగా చేసుకుని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మీడియా సమావేశంలో మాట్లాడారు. "ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశంలో అరాచకాన్ని, ద్రోహాన్ని ప్రోత్సహించే నమూనాను ప్రదర్శిస్తున్నారు. ఈ కుట్రలకు విదేశీ ఏజెన్సీలతో సంబంధాలు ఉన్నాయని నేటి నివేదిక బట్టబయలు చేసింది. కాబట్టి, ఈ ద్రోహుల నాయకుడు ఎవరు? అని ప్రశ్నించడంలో తప్పు లేదు" అని భాటియా ధ్వజమెత్తారు. దురదృష్టవశాత్తు మన ప్రతిపక్ష నేత బాధ్యతారాహిత్యంగా, అపరిపక్వంగా వ్యవహరిస్తున్నారని, లభిస్తున్న ఆధారాల ప్రకార ఆయనను దేశద్రోహి లేదా మీర్ జాఫర్ అని పిలవడంలో అతిశయోక్తి లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఫాక్స్ న్యూస్ రిపోర్ట్ ప్రకారం 'రెడ్-గ్రీన్ ఎకోసిస్టమ్ ఆఫ్ ప్రొటెస్ట్' నడుస్తోందని, ఇందులో 'రెడ్' అంటే కమ్యూనిస్ట్ వర్గాలని, 'గ్రీన్' అంటే ఇస్లామిక్ వర్గాలని ఆయన వివరించారు. మరో బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి సైతం 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. "ప్రపంచవ్యాప్త దర్యాప్తులో కాంగ్రెస్ సాగిస్తున్న అరాచకం, ప్రభుత్వాన్ని మార్చే కుట్ర బహిర్గతమైంది" అని ఆయన పేర్కొన్నారు. 'ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్' (పీఐ) అనే కమ్యూనిస్ట్ సంస్థ ఫ్రాన్స్, అల్బేనియా, భారత్‌లోని నిరసనలకు ఒకేరకమైన సందేశాలను సమన్వయం చేసిందని, కొత్త తిరుగుబాటు ద్వారా వ్యవస్థీకృత శక్తిని సాధించడమే దీని లక్ష్యమని ఆ నివేదికను ఉటంకిస్తూ భండారి ఆరోపించారు. అంతేకాకుండా, "2025 ఏప్రిల్ 10న రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు 10 జనపథ్‌లో ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇది విదేశీ ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తుల రిమోట్ కంట్రోల్‌లో కాంగ్రెస్ ఉందనడానికి నిదర్శనం" అని ప్రదీప్ భండారి సంచలన ఆరోపణలు చేశారు. ఈ సమావేశంపై, నిరసనల సమయంలో పీఐతో సమన్వయం చేసుకున్నారా అనే అంశంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం: 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు

'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేదికలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు. 'సషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేదికలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

గడ్డం పెంచితే కేటీఆర్ సీఎం అయిపోతాడా? ధర్మపురి అర్వింద్

ఈ పొత్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డంకిగా ఉన్నారని, ఆయనపై కాంగ్రెస్ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని అన్నారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌ను సీఎం పదవి నుంచి తొలగించేందుకు అధిష్ఠానం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ సైలెంట్‌గా ఉందన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాజకీయ తుపాను సృష్టించేందుకు తెరవెనుక పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గడ్డం పెంచారని, ఆయన గడ్డం పెరిగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఎదగలేకపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండానే విజయం సాధిస్తుందని అర్వింద్ స్పష్టం చేశారు.

తెలంగాణలో దసరా ధూమ్ ధామ్.. నాలుగు రోజుల్లో రూ.755 కోట్ల మద్యం విక్రయాలు



ఈసారి విక్రయాలు అంచనాలను మించిపోయాయి. ముఖ్యంగా పండుగకు ముందురోజైన అక్టోబర్ 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోవడం గమనార్హం. దసరా ముందు విక్రయాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102.17 కోట్లు, 16న రూ.126.32 కోట్లు, 17న రూ.223.25 కోట్ల మద్యం అమ్ముడైంది. 15, 18 తేదీల్లో డిపోలకు సెలవు కావడంతో ఆ రెండు రోజులు మినహాయించి ఈ గణాంకాలు నమోదయ్యాయి. విక్రయాల సరళిని చూస్తే ఎప్పటిలాగే బీర్ల హవా కొనసాగింది. ఈ నాలుగు రోజుల్లో మొత్తం 10.44 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా, 6.83 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ విక్రయాలు జరిగాయి. ఈ అమ్మకాలతో అక్టోబర్ 19 నాటికే ఈ నెలలో మొత్తం మద్యం విక్రయాల విలువ రూ.2,055 కోట్లకు చేరుకుంది. దసరా సీజన్ కావడంతో నెల చివరి నాటికి విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని 17 డిపోల ద్వారా 2,620 వైన్‌షాపులు, 1,113 బార్ అండ్ రెస్టారెంట్లతో పాటు ఇతర క్లబ్బులు, పబ్బులకు మద్యం సరఫరా అవుతోంది.

మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత నాది

మొదటి పేజి తరువాయి

పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేశారని కొనియాడారు. ఆయనను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్దఎత్తున నిధులు చెల్లించి విడిపించారని తెలిపారు.

మా ప్రభుత్వం కులగణన చేపట్టింది..

బ్రిటిష్ హయాంలో కులగణన చేశారని.. వందేళ్ల తర్వాత తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. కులగణన చేసినందుకనే ఈ రోజు బలంగా ప్రతి కులం.. తమ గళం వినిపిస్తోందని అన్నారు. ఎవరైనా కులగణనలో తమ జనాభా తక్కువగా ఉందని భావిస్తే పూర్తి వివరాలిస్తే లెక్కలను సవరిస్తామని చెప్పారు. లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చలేకపోయారని అన్నారు. ఈ అంశంపై వచ్చే క్యాబినెట్ భేటీలో చర్చిస్తామని మాటిచ్చారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో అధ్యయనం చేయిస్తామని వెల్లడించారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉందని తెలిపారు.

జరిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశాం..

జరిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. బీసీ కులగణన చేపట్టామని అన్నారు. తాను గతంలో టీపీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్‌ను టీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించానని తెలిపారు. శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చానని.. మంత్రిని చేశానని వ్యాఖ్యానించారు. నీలం మధుకు ఎంపీ టికెట్ ఇచ్చానని తెలిపారు. ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం..

గత ప్రభుత్వాలు చేసిన సంక్షేమానికి.. తమ పాలనలో రెట్టింపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ వచ్చాక రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించామని తెలిపారు. గత పాలకులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్నల చరిత్రను కనుమరుగు చేశారని అన్నారు. ట్యాంక్ బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఆవిష్కరిస్తామని తెలిపారు. పండుగ సాయన్న, గద్దర్, అందెశ్రీ వంటి వారు జీవితమంతా సమాజం కోసమే జీవించారని కొనియాడారు. బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమని.. ఆ ఎన్నికల్లో రాహుల్‌కి అండగా ముదిరాజ్‌లు నిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఏపీకి తుఫాన్ ముప్పు..! భారీ వర్షసూచన.. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్..

మొదటి పేజి తరువాయి

దీంతో రైలు ఇంజిన్ బోల్తా పడింది. పలువురికి గాయాలు కాగా.. వారిని ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.. కేరళం-కన్యాకుమారి మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. తిరునల్వేలి, కన్యాకుమారిలో జలపాతాలు మూసివేశారు. కాగా.. ఇప్పటికే నైరుతి బంగాళాఖాతంలో తమిళనాడు తీరానికి ఆనుకుని కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైతో పాటు తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణిపేట జిల్లాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయి. రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చెన్నై సహా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అక్టోబర్ 26 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ కేంద్రం హెచ్చరించింది.



ఏపీకి భారీ వర్షసూచన

బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే వారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ×వీణ హెచ్చరించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం, తమిళనాడు తీర ప్రాంత ఆవర్తనం నుంచి ఉత్తర కోస్తా వరకు సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఇది శుక్రవారం ఉదయానికి ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతానికి చేరుకోనుంది. ఆ తర్వాత పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ.. ఆగ్నేయ, తూర్పు-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ అంచనావేసింది.. ఆపై అది వాయుగుండంగా మారే అవకాశముందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో అక్టోబర్ 27 నుంచి ఉత్తర కోస్తాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కాకినాడ, విశాఖ జిల్లాల్లో గాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. తీర ప్రాంత ప్రజలు ఎక్కువ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదివారం నుంచి మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. ఇప్పటికే వెళ్లిన వారుంటే.. వెంటనే ఇళ్లకు చేరుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో సైతం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

భారత్- ఈయూ ఖీూతో కొత్త అవకాశాలు'- పోలాండ్ ప్రధానితో మోదీ ద్వైపాక్షిక చర్చలు

మొదటి పేజి తరువాయి

'పోలాండ్ ప్రధానికి స్వాగతం పలకడం నాకు చాలా ఆనందంగా ఉంది. 2024లో నేను పోలాండ్‌లో పర్యటించినప్పుడు ఆయన నాకు, నా ప్రతినిధి బృందానికి ఘన స్వాగతం పలికారు. ఆ పర్యటనలో ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి ఉన్నతీకరించాం. ఈ బలమైన పునాదిపై, గత రెండేళ్లుగా మా భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంది. ఈరోజు పోలాండ్ ప్రధానితో జరిగిన సమావేశంలో మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. భారతదేశం, పోలాండ్ మధ్య స్నేహం కేవలం దౌత్య సంబంధాలపై మాత్రమే కాకుండా మానవత్వం, కరుణ అనే ఉమ్మడి వారసత్వంపై కూడా ఆధారపడి ఉంది. మన పెరుగుతున్న ఆర్థిక బలం భారత్-పోలాండ్ భాగస్వామ్యానికి కొత్త అవకాశాలను సృష్టించింది. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈ అవకాశాలను మరింత విస్తృతం చేసింది."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

"ప్రపంచం నేడు అనిశ్చితి, మార్పుల గుండా వెళుతోంది. ఇలాంటి సమయంలో భారత్- పోలాండ్ వృద్ధి, సాంకేతికత, ఆవిష్కరణలకు ముఖ్యమైన కేంద్రాలుగా ఆవిర్భవిస్తున్నాయి. పోలాండ్ జీడీపీ 1 ట్రిలియన్ డాలర్ల చారిత్రాత్మక మైలురాయిని దాటింది. అందుకు ప్రధాని టస్క్‌ను నేను అభినందిస్తున్నాను. గత త్రైమాసికంలో భారత్ కూడా 7.8 శాతం అద్భుతమైన వృద్ధి రేటును నమోదు చేసింది. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక బలం భారత్-పోలాండ్ భాగస్వామ్యానికి కొత్త అవకాశాలను అందిస్తోంది. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈ అవకాశాలను మరింత బలోపేతం చేసింది. ప్రధాన మంత్రి టస్క్ ఒక పెద్ద వ్యాపార ప్రతినిధి బృందాన్ని తీసుకురావడం నాకు ప్రత్యేకంగా సంతోషంగా ఉంది. ప్రపంచం కోసం విశ్వసనీయమైన సరఫరా గొలుసులను అభివృద్ధి చేయడానికి ఇరు దేశాల కంపెనీలు కలిసి పనిచేస్తాయి. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం అనే మన ఉమ్మడి లక్ష్యాన్ని కూడా సాకారం చేసుకుంటాయని మేము విశ్వసిస్తున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు. భారత్- ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అమలుతో పోలాండ్‌కు యంత్రాలు, రసాయనాలు, ప్లాస్టిక్‌లు, ఇంజినీరింగ్ వస్తువుల భారతీయ ఎగుమతులకు కొత్త అవకాశాలు లభిస్తాయన్నారు. అదే సమయంలో అధునాతన తయారీ, ఆహార శుద్ధి, బయోటెక్నాలజీ, రైల్వేలు, రవాణా వంటి రంగాలు కొత్త పోలిష్ పెట్టుబడులను ఆకర్షిస్తాయని తెలిపారు. రక్షణ, అంతరిక్ష, ఇంధన రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి భారత్- పోలాండ్ అంగీకరించాయని చెప్పారు. "రక్షణ, అంతరిక్ష, ఇంధన రంగాల్లో మన సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ రోజు మనం అంగీకరించాం. ఈ వ్యూహాత్మక రంగాలన్నింటిలోనూ భారత్‌తో కలిసి సహ-అభివృద్ధి, సహ-ఉత్పత్తిలో పాలుపంచుకోవాలని పోలిష్ కంపెనీలను మేము ఆహ్వానిస్తున్నాం. కీలక ఖనిజాలు, బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియల్లో పోలాండ్‌కు ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించుకుని, మేము కొత్త భాగస్వామ్యాలను కూడా ఏర్పరుస్తాం." అని ప్రధాని మోదీ అన్నారు.

2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు

మొదటి పేజి తరువాయి

అమిత్ షా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "దశాబ్దాలుగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. ఈ ధోరణి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు నుంచే జరుగుతోంది. కానీ, మీరు(ప్రతిపక్షాలు) అనుసరిస్తున్న ఈ ప్రతికూల రాజకీయాలను చూస్తుంటే, 2030 నాటికి కూడా ఎన్నికల్లో గెలవలేరు. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే గెలుస్తుందో అక్కడ ఎన్నికల సంఘం బాగా పనిచేస్తుందని, ఎక్కడ ఓడిపోతే అక్కడ ఈసీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే, నిరసనలు, ఆందోళనలు చేయడం వల్ల సాధించేదేమీ లేదు. ఇక యమునా నది విషయానికొస్తే, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ పాలకులు మురుగునీటిని వదిలేయడంతోనే యమునా నది కలుషితంగా మారింది. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం మురుగునీటి విడుదలను తగ్గించగలిగింది. యమునా నదికి పునరుజ్జీవం కల్పించిన తర్వాతే 2029 సార్వత్రిక ఎన్నికల కోసం ప్రజల మద్దతు కోరతాం."

- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

'ఇప్పటికే 40 శాతానికి పైగా ప్రయాణాన్ని పూర్తి చేశాం'

దిల్లీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడానికి గత ప్రభుత్వం ఏమీ చేయలేదని, కేవలం ఆందోళనలు, నిరసనల ద్వారానే రాజకీయాలు చేసిందని షా విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం భారీ ప్రక్షాళన చేపట్టామని అన్నారు. రాజధానిలో పేరుకుపోయిన చెత్త డంపింగ్ ప్రదేశాలను ఖాళీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని షా గుర్తు చేశారు. "దిల్లీలో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి నెలలోనే మోదీ ఒక కీలక సమావేశాన్ని నిర్వహించారు. యమునా నది శుద్ధికి సంబంధించిన తన దార్శనికతను ఆయన దిల్లీ ప్రభుత్వానికి, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. ఇంత తక్కువ వ్యవధిలోనే, ఈ లక్ష్య సాధన దిశగా మనం ఇప్పటికే 40 శాతానికి పైగా ప్రయాణాన్ని పూర్తి చేశాం. మురుగునీటి శుద్ధి, తాగునీటికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కూడా కలిగి ఉన్న రూ.9,000 కోట్లకు పైగా విలువైన ఈ ప్రాజెక్టులు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇతర అధికారుల కృషి ఫలితంగా ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొత్తగా ప్రారంభించిన కార్యక్రమాలు నది సమగ్ర పునరుజ్జీవనానికి వెన్నెముకగా నిలుస్తాయి. అలాగే నగర తాగునీటి



మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయి" అని షా నొక్కి చెప్పారు. అంతకుముందు, నక్సలిజాన్ని రూపుమాపినట్లే దేశం నుంచి మాదకద్రవ్యాల మహమ్మారిని కూడా తరిమేస్తామని అమిత్‌షా స్పష్టం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. అన్ని రాష్ట్రాల పోలీసులు కలసికట్టుగా, రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

విదేశీ బొగ్గు మాటున బాగోతం!

స్వదేశీ మట్టిలోనే 90 శాతానికి పైగా సమృద్ధిగా బొగ్గు నిల్వలు ఉన్నా.. 'విదేశీ బొగ్గు దిగుమతి' అనే ఒకే ఒక్క ప్రభుత్వ నిబంధన దేశంలో కోట్ల కుటుంబాల బతుకులను చీకట్లోకి నెట్టేసింది. రాష్ట్రాల అభ్యంతరాలను తొక్కిపెట్టి, కేవలం 10 శాతం విదేశీ బొగ్గును తప్పనిసరి చేయడం వెనుక రూ. 90 వేల కోట్ల కార్పొరేట్ లాభాలు ఉన్నాయి. తక్కువ నాణ్యత గల బొగ్గును విదేశాల నుంచి ఎందుకు దిగుమతి చేసుకుంటున్నాం? తెలుగు రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడానికి కారణాలు ఏమిటి? ఈ శతాబ్దపు అతిపెద్ద 'కోల్ దోపిడీ' వెనుక ఉన్న దిగ్భ్రాంతికర వాస్తవాల సమగ్ర కథనం.. భారతదేశంలో అవసరమైన బొగ్గులో దాదాపు 90 శాతం మన దేశంలోని బొగ్గు గనుల నుంచే సమకూరుతుంది. మన దేశంలోనే తగినంత సహజ వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలు ప్రజల నెత్తిపై అదనపు భారాలను మోపుతున్నాయి..

10% బొగ్గు దిగుమతి తప్పనిసరి అంటూ..

దేశంలోని అన్ని పవర్ ప్లాంట్లు తమ అవసరాల కోసం తప్పనిసరిగా 10 శాతం బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం హుకుం జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన ఈ దిగుమతి ఆదేశాలను పలు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశీయంగా బొగ్గు కొరత లేనప్పుడు విదేశాల నుంచి అత్యధిక ధరల

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఇంచార్జ్ జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చ

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 22 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ మేరకు ఉప్పల్ జోనల్ కమిషనర్ ఇన్‌చార్జి, సంచిత్ గంగ్వార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరంగా చర్చించారు. వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే, ఇప్పటికే ప్రతిపాదించిన మరియు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజల సమస్యల



పరిష్కారం కోసం అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం..

మరి బీసీలకు రాజ్యాధికారంలో వాటా కల్పించరా?

- కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలి

- గవర్నర్ కోటాలో భర్తీ చేసే నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవుల్లో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలి.....

- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 22 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్ పి వెంకటయ్య)

తెలంగాణ రాష్ట్రంలో మహనీయుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడం ద్వారా వారి సేవలను స్మరించుకోవడం అభినందనీయమని,అయితే బీసీలకు రాజకీయ అధికారంలో తగిన ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు.రాష్ట్ర జనాభాలో గణనీయమైన వాటా కలిగిన బీసీలకు రాజకీయ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు కేవలం మహనీయుల విగ్రహాలు, జయంతి ఉత్సవాలకే పరిమితం కాకుండా, పాలనలోనూ నిర్ణయాధికారంలోనూ సముచితమైన భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో 50 శాతం బీసీలకు కేటాయించాలి. బీసీల జనాభా దామాషా, సామాజిక న్యాయం ప్రాతిపదికన నామినేటెడ్ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా త్వరలో భర్తీ చేయనున్న గవర్నర్ కోటా నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవుల్లో ఇద్దరు బీసీ నాయకులకు అవకాశం కల్పించి,బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని



నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

మాజీ మంత్రి కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.
ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, పార్టీ బలోపేతం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.
పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై నాయకులు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.
ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నంబావిలో ఘనంగా ఎస్.ఆర్. శంకరన్ జయంతి వేడుకలు

- విద్య, సమానత్వం, ఆత్మగౌరవమే స్వేరోస్ ఆశయాలు

- అణగారిన వర్గాల అభ్యున్నతికి శంకరన్ సేవలు చిరస్మరణీయం

చిన్నంబావి మండలం, అక్టోబర్ 22,మండలం రీపోటర్ భాను ప్రకాష్ :

చిన్నంబావి మండల కేంద్రంలో ఎస్.ఆర్. శంకరన్ జయంతి, స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వేరోస్ జెండాను ఆవిష్కరించి, అనంతరం స్వేరో గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత స్వేరోస్ టెన్ కమాండ్మెంట్స్ (పది ఆజ్ఞలు) చదివి, వాటి ఆశయాలను జీవితంలో ఆచరిస్తూ విద్య, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్.ఆర్. శంకరన్ చేసిన సేవలను స్మరించుకుంటూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా వికాసానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని, యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యావంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. స్వేరోస్ ఆశయాలైన విద్య, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, వివక్షకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు కేతపాగ మధు, పాలమూరు యూనివర్సిటీ స్వేరోస్ అధ్యక్షుడు చక్కెర పవన్‌కుమార్, చిన్నంబావి మండల మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్, సంపంగి మద్దిలేటి, ఎస్. మద్దిలేటి, ఉపసర్పంచ్ బిచ్చన్న, డేగ శేఖర్, ఆటో కురుమయ్య, స్వేరోస్ సభ్యులు కే. కిరణ్, పి. సాయికృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు. శంకరన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్య ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ పురోగతికి తోడ్పడాలని నాయకులు పిలుపునిచ్చారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పిల్లి నాగరాజ్ ముదిరాజ్

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 22 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజ్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా పండుగ విశిష్టతను గుర్తుచేస్తూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

మాజీ మంత్రి హరీశ్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మీూా చింత ప్రభాకర్

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 22 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..








హైదరాబాద్‌లో మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కు దసరా సందర్భంగా మీూా చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జమ్మి ఆకులు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించుకుని, ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు ,దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు ,కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు , ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు కార్యకర్తలు ఉన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశం

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 22 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :



కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,పారిజాత నరసింహారెడ్డి,ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ప్రతి పట్టభద్రుడు వెంటనే తన ఓటును నమోదు చేసుకుని, కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మతపరమైన కులపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలి

- బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్

ప్రజా న్యూస్, ఆందోల్ మండల్ రిపోర్టర్, మహమ్మద్ ఆబిద్, 22 అక్టోబర్



సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రం లో దసరా పండుగ సందర్భంగా జరిగిన గొడవలు రాష్ట్రానికి మంచిది కాదు మానవత్వం భావంతో ప్రజలం క్షేమమే లక్ష్యం గా ఉండాలి కానీ ఎలాంటి అవాంఛనీయ గొడవలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి రెచ్చగొట్టే శక్తులపైన వ్యక్తులపైన తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి హత్నూర మండల కేంద్రంలో ప్రజల క్షేమం కోసం పని చేయాలి కానీ కులం మతం అని రెచ్చగొట్టే గొడవలను చేసుకోవడం ఆత్మ గౌరవం దెబ్బ తీసే విధంగా మానవత్వం భావాలతో పండుగలు జరుపుకోవాలని కానీ వ్యక్తిగతమైన కక్షలతో కులపరమైన ద్వేషం మతపరమైన ద్వేషం పండుగలకు ముడిపెట్టి గ్రామాల్లో విధ్వశాలు రెచ్చగొట్టే విధంగా ఏ వ్యక్తి ప్రవర్తించిన తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణం ప్రజల్లో నెలకొల్పే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలు చొరవ తీసుకోవాలని భద్రత కల్పించాలి లేనిపక్షంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సామ్రాట్ గోవర్ధన్ హెచ్చరించారు

బహుజనుల కోసం జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడు పండుగ సాయన్న

- పండుగ సాయన్న 174వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 22, ప్రజా న్యూస్ నెట్ వర్క్, జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :
బహుజనుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడు పండుగ సాయన్న అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కొనియాడారు. బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పండుగ సాయన్న 174వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చేసిన పోరాటాలను, బహుజనుల కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహనీయుల ఆశయాలను నేటి తరాలు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బహుజనుల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడం, వారి ఆశయాలను భావితరాలకు అందించడం అవసరమని తెలిపారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ, సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు తన్నీరు రాంబాబు, చెల్లమళ్ల నరసింహతో పాటు బీసీ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

- రావణ వద పేరుతో అంబేద్కర్ ను అవమానించే విధంగా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఎల్కతుర్తి/ అక్టోబర్ 22 ప్రజా న్యూస్ నెట్వర్క్, రిపోర్టర్ బొంకూరి కార్తీక్:
తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్.రావణ వద పేరుతో అంబేద్కర్ ను అవమానించే విధంగా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్.గురువారం ఎలుకుతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్, మండల అధ్యక్షుడు బొంకూరు రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.ఈనెల 20వ తేదీన రావణ వద పేరుతో భక్తి ముసుగులో భాధుడు ఎక్కువ అనే చండగా ఈ బ్రాహ్మణీయ మనువాదులు ఈ యువతకు ఎం నేర్పిస్తుందని మండిపడ్డారు. ప్రపంచమంతా కరోనా తర్వాత ఏళ్ళిన ప్రభావంతో ప్రజలంతా అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో రావణుడు వద పేరుతో అంబేద్కర్ అవమానించడమే కాకుండా, భారీ బాంబుల పేల్లులతో శబ్ద కాలుష్యం, వాతావరణాన్ని మొత్తం కలుషితం మాయం చేసే పనులను ప్రోత్సహించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా హెచ్చరించారు.నేటి యువత దేశ భవిష్యత్తు నిర్ణయించే వారికి ఈ విష సంస్కృతితో కలిసిమెలిసి ఉన్న వాళ్లను విడదీసే విధంగా,బిజెపి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను స్వస్తి పలకాలని తెలిపారు అవహేళన చేసే విధంగా వారు చేస్తున్న ఈ దారుణాలకు అడ్డుకట్టు వేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆలోచన వారిదైతే ఆచరణ చేసేది అట్టడుగు వర్గాల ప్రజలే దీనిని బడుగు బలహీన అనగారిన వర్గాల ప్రజలు అర్థం చేసుకొని రానున్న రోజులలో ఇలాంటి నీచ సాంస్కృతికి పాల్పడకుండా ఉజ్వల భవిష్యత్తును కాలరాసుకోకుండా ఉండాలని యువతకు సూచించారు. రానున్న రోజుల్లో రావణ వధ కార్యక్రమాలను చేపట్టకుండా ప్రభుత్వము ప్రజాప్రతినిధులు అభ్యుదయవాదులు, సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థ నాయకులు ముందుకు రావాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేత్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య, ముఖ్య సలహాదారులు ఈసంపల్లి నీలయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం,రాష్ట్ర అధికార ప్రతినిధి ఇసంపల్లి రమేష్, రాష్ట్ర కార్యదర్శి గాజుల చందర్,రాష్ట్ర నాయకులు అంబాల ఆనంద్,సాతూరి కోమల,జిల్లా నాయకులు అంబాల ఆర్య రాజ్, పెండ్యాల సుదర్శన్,మండల నాయకులు కాంతారావు,గడిపే చంటి, బొల్లారపు శ్రీనివాస్, చిలుముల ప్రమోద్,సాతూరి ప్రసాద్,కట్కూరి రాజేందర్,గ్రామ కమిటీల సభ్యులు, అంబేద్కర్ వాదులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐతో కాంగ్రెస్ నేతల భేటీ

- చెన్నారావుపేటకు కొత్తగా బాధ్యతలు..

- ఎస్ఐ గోవర్ధన్‌కు నాయకుల శుభాకాంక్షలు



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ గోవర్ధన్‌ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌బాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట సొసైటీ మాజీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, జీఎస్టీ సెల్ మండల నాయకుడు ముఖ్య భాస్కర్, ధర్మతండా సర్పంచ్ బౌడ రవి నాయక్, ఉపసర్పంచ్ బిక్షపతి నాయక్, వార్డు సభ్యులు రాజు, మంగ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్, స్వామి, వాల్‌సింగ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

కంపసాగర్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

- పట్టభద్రుల ఓటు హక్కు నమోదు చేసుకోవాలి..

కాంగ్రెస్ నాయకుల పిలుపు



త్రిపురారం మండలం, అక్టోబర్ 22, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ గాసిరాం:
త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామంలో నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొపగాని శ్రీనివాస్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనుముల అనంతరెడ్డి, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, హుస్సేన్, పీబీ రవి, అవిరెండ్ల వీరయ్య, డ్రిప్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కొండా రమాదేవి భాస్కర్, వార్డు సభ్యులు మీసాల సైదులు, అవిరెండ్ల రవి, మైనం సైదులు, కలకొండ శ్రీను, అవిరెండ్ల శివ, అవిరెండ్ల వెంకయ్య, బొజ్జ సోమయ్య, బందరపు యాదగిరి, యల్లాపుల కృష్ణ, శ్రీను, అవిరెండ్ల జానయ్య, అవిరెండ్ల అశోక్, పరంగి నాగరాజు, ఇరిగి సైదులు, ప్రభాకర్, మైనం యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో గజగజలాడుతున్న హుజూర్‌నగర్..

పట్టణంలో భయాందోళనలు!

ఇళ్లకు తాళాలు వేసి వెళ్లాలంటేనే భయం.. బంగారం, వెండి, నగదు చోరీల కలకలం

సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 22, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

హుజూర్‌నగర్ పట్టణంలో వరుస చోరీలు, వృద్ధురాలి హత్య ఘటన తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఒకవైపు ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న 73 ఏళ్ల వృద్ధురాలిని హత్య చేసి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును దుండగులు అపహరించుకెళ్లిన ఘటన ప్రజలను ఉలిక్కిపడేలా చేయగా, మరోవైపు ఇళ్లలో చోరీలు జరుగుతున్నాయన్న సమాచారం పట్టణంలో భయాందోళనలకు కారణమవుతోంది. సుందరయ్యనగర్‌లోని లక్ష్మయ్య రైస్ మిల్లు సమీపంలో నివసిస్తున్న మామిడి రాములమ్మ (73), భర్త బ్రహ్మం, తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రివేళ ఇంట్లోకి చొరబడి ఆమెను హత్య చేసి, మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించినట్లు ఫిర్యాదు అందింది. ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలికే రక్షణ లేకుండా పోయిందా? అనే ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు మామిడి నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుజూర్‌నగర్ ఎస్ఐ చలికంటి నరేష్ కేసు నమోదు చేయగా, సీఐ జి. చరమంద రాజు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు శ్రీనివాస థియేటర్ వెనుక బజారు ప్రాంతంలో యజమానులు ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లిన సమయంలో చోరీ జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో సుమారు 20 తులాల బంగారం, కిలో వెండి అపహరణకు గురైనట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఈ వివరాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.
అంతేకాకుండా పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో సైతం సుమారు రూ.7 వేల నగదు చోరీకి గురైనట్లు సమాచారం. వరుస ఘటనలతో పట్టణంలో అసలేం జరుగుతోందన్న ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలోనైనా, ఇంట్లో నిద్రిస్తున్న సమయంలోనైనా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రజల్లో భద్రతపై ఆందోళన పెంచుతోంది. ముఖ్యంగా వృద్ధులు నివసించే ఇళ్ల వద్ద భద్రత, రాత్రివేళ పోలీసుల నిఘా, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణ మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
వృద్ధురాలి హత్య కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని నిందితులను గుర్తించాలని, పట్టణంలో జరిగిన ఇతర చోరీల వివరాలను కూడా సమగ్రంగా పరిశీలించి బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేలా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, రాత్రి గస్తీని పెంచి పట్టణ ప్రజలకు భద్రతపై భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వరుస చోరీలు.. వృద్ధురాలి హత్య.. భయాందోళనల్లో హుజూర్‌నగర్ ప్రజలు.. ఈ ఘటనలకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందోనని పట్టణవాసులు ఎదురుచూస్తున్నారు.

హుజూర్‌నగర్‌లో రోడ్ల దుస్థితి.. ప్రమాదాలకు ఆహ్వానం!

- ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట భారీ గుంతలు.. అంబులెన్స్‌ల రాకపోకలకు ముప్పు!

- పొట్టి శ్రీరాములు సెంటర్, లింగగిరి రోడ్డులో ప్రమాదకర పరిస్థితులు..

- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆందోళన





హుజూర్‌నగర్ పట్టణం, అక్టోబర్ 22, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో రహదారుల దుస్థితి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదుట, పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాల భయంతో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం రోగులు, వారి కుటుంబ సభ్యులు, వాహనదారులు రాకపోకలు సాగించే ప్రభుత్వ ఆసుపత్రి ముందు రహదారిపై గుంతలు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తీసుకొచ్చే అంబులెన్స్‌లకు ఈ గుంతలు అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు లింగగిరి రోడ్డులోని మూలమలుపు వద్ద వాహనాలు వేగంగా వెళ్లడం, కొందరు రాంగ్ రూట్‌లో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను సృష్టిస్తోంది. రహదారిపై గుంతలు, మూలమలుపు వద్ద అస్తవ్యస్తమైన రాకపోకలు కలిస్తే ఏ సమయంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఉన్న గుంతలను తక్షణమే పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాలని, పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద మరమ్మతులు చేపట్టాలని, లింగగిరి రోడ్డులోని మూలమలుపు వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత మరమ్మతులు చేపట్టడంతో పాటు రాంగ్ రూట్ ప్రయాణాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే రహదారుల సమస్యలను పరిష్కరించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

సూర్యాపేట 15వ వార్డులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు సహాయ కేంద్రం ప్రారంభం

- అర్హులైన పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి : పటేల్ రమేష్ రెడ్డి

- ఓటరు నమోదుపై అవగాహన.. పట్టభద్రులకు సహాయ కేంద్రం ద్వారా సేవలు

సూర్యాపేట పట్టణం, అక్టోబర్ 22, 2026, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:



సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కోసం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత ప్రారంభించారు. 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా ఉమ్మడి ఖమ్మంవరంగల్‌నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, నమోదు సమయంలో అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నారు.

ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తన ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై సరైన అవగాహన కల్పించేందుకు ఇలాంటి సహాయ కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి ఖమ్మంవరంగల్‌నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అక్క డీవైఎస్పీ.. తమ్ముడు ఎస్ఐ.. సూర్యాపేట జిల్లా బిడ్డల ఘనత!

- పేద కుటుంబం నుంచి పోలీసు ఉన్నత కొలువుల వరకు.. పట్టుదలతో విజయ శిఖరాలకు అక్కాతమ్ముళ్లు

- ప్రభుత్వ పాఠశాలలో చదివి పోటీ పరీక్షల్లో విజయం.. గ్రామస్తుల అభినందనలు

సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 22,ప్రజా న్యూస్ నెట్ వర్క్, జిల్లా ప్రతినిధి షేక్. అబ్దుల్ రజాక్ :

పేద కుటుంబం నుంచి వచ్చి పట్టుదలతో చదివి పోలీసు శాఖలో ఉన్నత పదవులను సాధించిన అక్కాతమ్ముళ్లు సట్టు భవాని, సట్టు వినయ్ పలువురికి ఆదర్శంగా నిలిచారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయలసింగవరానికి చెందిన వీరిద్దరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి, కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గ్రామస్తుల్లో ఆనందాన్ని నింపింది. అక్క సట్టు భవాని సిరిసిల్లలో డీఎస్పీగా, తమ్ముడు సట్టు వినయ్ ఉప్పల్‌లో ఎస్ఐగా ఎంపికై పోలీసు శాఖలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు, పరిమిత వనరులు ఉన్నప్పటికీ లక్ష్యంపై దృష్టి పెట్టి నిరంతరం శ్రమిస్తే ఉన్నత స్థానాలను సాధించవచ్చని వీరి విజయ ప్రయాణం నిరూపిస్తోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉన్నత ఉద్యోగాలు పొందగలరని ఈ అక్కాతమ్ముళ్లు నిరూపించారని కొనియాడారు. దసరా పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సట్టు భవాని, సట్టు వినయ్‌లను ఘనంగా సత్కరించి, షీల్డులు అందజేసి అభినందనలు తెలిపారు. తమ గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచిన వీరిద్దరూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు




సేవలందించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. వీరి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలోని యువత విద్యపై దృష్టి సారించి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పలువురు సూచించారు.

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి.. కేసుల దర్యాప్తులో నాణ్యత పెంచాలి : ఎస్పీ కె. నరసింహ

నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ.. నేరస్థులకు శిక్షలు పడేలా పక్కా దర్యాప్తు






సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 22, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

సూర్యాపేట జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికవరీలో ఉన్న వాహనాలు, కేసులకు సంబంధించిన సామగ్రిని పరిశీలించడంతో పాటు స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. వివిధ రకాల రికార్డులు, కేసు దస్త్రాలు, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది పనితీరు, విధి నిర్వహణ సామర్థ్యం, శిక్షణ తదితర అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి పౌరుడికి రక్షణ కల్పించడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. కేసుల నమోదు నుంచి దర్యాప్తు పూర్తయ్యే వరకు ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం చేపట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నేరాలకు సంబంధించిన కీలక ఆధారాలను శాస్త్రీయంగా సేకరించి, నాణ్యమైన దర్యాప్తు ద్వారా న్యాయస్థానాల్లో నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేయాలని తెలిపారు. నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ, పటిష్టమైన నిఘా తప్పనిసరి అని పేర్కొంటూ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసి ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక పరిస్థితులు, ప్రజల సమస్యలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరుగుతాయని పేర్కొంటూ, ఫిర్యాదుదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్ఐ ఐలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌదీ ఎయిర్‌పోర్ట్‌పై హౌతీల దాడి.. భారతీయుడి సహా ఇద్దరి మృతి



సౌదీ అరేబియాపై యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు దాడులను మరింత తీవ్రతరం చేశారు. బుధవారం రాత్రి దమ్మామ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడిలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈ విషయాన్ని సౌదీ సివిల్ ఏవియేషన్ అథారిటీ నేడు ఒక ప్రకటనలో అధికారికంగా ధ్రువీకరించింది. మృతుల్లో ఒకరు సౌదీ పౌరుడు కాగా, మరొకరు భారతీయుడని అధికారులు తెలిపారు. దాడి కారణంగా విమానాశ్రయానికి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. గత కొన్ని వారాలుగా సౌదీ అరేబియాలోని చమురు క్షేత్రాలు, పౌర మౌలిక సదుపాయాలపై హౌతీల దాడులు తీవ్ర స్థాయిలో పెరిగాయి. ఈ దాడుల కారణంగా రియాద్‌లోని ప్రధాన విమానాశ్రయాన్ని మూసివేయడంతో పాటు సౌదీ ప్రభుత్వం ఓ కీలక పెట్టుబడుల సదస్సును కూడా వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేవలం ఈ నెలలోనే సౌదీ విమానాశ్రయాలపై జరిగిన వివిధ దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 22 మంది మరణించినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీలు మారిటైమ్ దిగ్బంధనం విధించడం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ముడి చమురు ఎగుమతిదారు అయిన సౌదీ అరేబియా నుంచి వెళ్లే ఆయిల్ షిప్‌మెంట్లకు ఇది పెద్ద ముప్పుగా మారింది. యెమెన్‌లో సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు, ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఏళ్లుగా అంతర్యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గత జులైలో విఫలమైంది. అప్పటి నుంచి హౌతీలు దాడులను తీవ్రతరం చేశారు. ఒప్పందం ముగిసిన తర్వాత సౌదీ నౌకలు, భూభాగాలు, చమురు క్షేత్రాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిన హౌతీలు, సెప్టెంబర్‌లో భారీ దాడికి దిగి ఎర్ర సముద్ర తీరంలోని పలు ప్రభుత్వ ఆధీన ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి ప్రతిగా హౌతీల నియంత్రణలో ఉన్న యెమెన్‌లోని పలు ప్రాంతాలపై సౌదీ వైమానిక దళం తరచూ వైమానిక దాడులు జరుపుతోంది. ఈ పరస్పర దాడులతో యెమెన్ సంక్షోభం మరింత తీవ్రమవుతోంది.

హైదరాబాద్‌లో 'అలయ్ బలయ్'..

అట్టహాసంగా ప్రారంభమైన వేడుకలు



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే 'అలయ్ బలయ్' సాంస్కృతిక కార్యక్రమం ఈరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మిల నేతృత్వంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెబుతూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ప్రతి ఏటా దసరా తర్వాత కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. బతుకమ్మ, బోనాలు, దప్పు, గుస్సాడీ, కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది 'నషా ముక్త్ భారత్' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం.ఈ వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలు పార్టీల నేతలు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో రాణించిన వారిని సత్కరించనున్నారు. వచ్చిన అతిథుల కోసం తెలంగాణ సంప్రదాయ వంటకాలతో విందు ఏర్పాటు చేస్తున్నారు. 2005లో దత్తాత్రేయ ప్రారంభించిన ఈ అలయ్ బలయ్, తెలంగాణ వారసత్వాన్ని జరుపుకొనే ఒక ప్రముఖ సామాజిక-సాంస్కృతిక వేడుకగా గుర్తింపు పొందింది.

ప్రకృతితో ఘర్షణ వద్దు..

విపత్తులను తప్పించలేం

: 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు



ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు.ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు.'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.